# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**దుబ్బాక, జులై 30, ప్రభాతవార్త:**

చేసిన అప్పులు తీర్చలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక పట్టణ పరిధిలో దుంపలపల్లి వార్డులో ఆదివారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుంపలపల్లి వార్డుకు చెందిన కుక్కల బిక్షపతి(45) వ్యవసాయం చేసుకుంటు తమ కుటుంబాన్ని పోషించుకునే వాడు. ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులతో పాటుగా ఇటీవలే ట్రాక్టర్ తీసుకోవడం జరిగింది. ట్రాక్టర్ కిస్తీలు కట్టలేక అప్పుల బారం అధికం కావడంతో అప్పులు తీర్చె మార్గ లేక అప్పుల బాధతో తమ వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని మృతి చేందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉంది. భార్య కుక్కల లక్ష్మి ఫిర్యాదు మేరకు అప్పుల బాధ భరించలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. మృత దేహాన్ని శవపరీక్ష నిమ్మితం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ గంగరాజు తెలిపారు.




## రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలి

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), జులై 30, ప్రభాతవార్త :**

రైతులు అరుతడి పంటల వైపు దృష్టి సారించాలని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మలు అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామంలో రైతులకు అదివారం తుంపర సేద్యం పరికరాలు పంపిణీ చేసి మాట్లాడారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే పంటలను సాగు చేసి రైతులు అర్థికంగా ఎదగాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో మండల వ్యాప్తంగా వేల సేద్యం పరికరాలు రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు పామాయిల్ తోటలను పెంచడానికి ముందుకు రావాలన్నారు. రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కొండం వనితరవీందర్‌రెడ్డి, కీసర పాపయ్య, కాముని శ్రీనివాస్, ములకల కనకరాజు, సదానందంగౌడ్, కాముని ఉమేష్‌చంద్ర, చంద్రకళరవిగౌడ్, లింగమూర్తి, బాబు, దుర్గారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సింగూరు ప్రాజెక్టులోకి వరద నీరు చేరిన దృశ్యం

## సింగూరుకు భారీగా వరద

**పుల్కల్, జులై 30, ప్రభాతవార్త:** మండలంలోని సింగూరు బాగారెడ్డి ప్రాజెక్టులోకి వరద నీరు వస్తూనే ఉంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.917 టీసంఎలు కాగా ప్రాజెక్టులో 25.794 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారి నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు డ్యాంకోలకి 11635 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వచ్చి చేరిందన్నారు. అవుట్ ఫ్లో 385 క్యూసెక్కులు వెళుతుందని నాగరాజు వివరించారు.

## టేకూర్‌లో ఘనంగా దూద్ పీర్ల సందడి

**-పీర్లకు దట్టీలు సమర్పించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు**



దూద్‌పీర్లకు దట్టీలు తీసుకుపోతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**న్యాల్‌కల్, జులై 30, ప్రభాతవార్త:** మోహరం ఉత్సవాలు ముగిసిన మరుసటి రోజు మండలంలోని టేకూర్ గ్రామానికి ఆయా మండలాల్లోని గ్రామాల (18 గ్రామాలు) నుంచి దూద్ పీర్లు రావడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం గ్రామానికి ఆయా గ్రామాల నుంచి దూద్ పీర్లను ఊరేగిస్తూ గ్రామానికి చేరుకుని గ్రామంలోని కొండ గట్టుపై దర్గాను దర్శించుకున్నారు. దూద్ పీర్ల ఉత్సవాలకు అధిక సంఖ్యలో హాజరయ్యే భక్తులకు గ్రామంలో అన్నదానం నిర్వహించడం సైతం ఆనవాయితీగా వస్తోంది. ఆదివారం జరిగిన దూద్‌పీర్ల జాతరకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, డిక్కీ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్‌లు హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. హద్నూర్ పోలీసులు గ్రామంలో బందోబస్తును నిర్వహించి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.

## శ్రీ విద్యాధరి క్షేత్రంలో మూల నక్షత్ర విశేష పూజలు



లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న మహిళా భక్తులు

**వర్గల్, జులై 30 (ప్రభాతవార్త):**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఆదివారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మూల మహోత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మూల మహోత్సవం పురస్కరించుకొని శ్రీ విద్యాధరి, శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ శనైశ్చర, శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ఆలయం వద్ద ముందస్తు ఏర్పాట్లు చేశారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన రైల్వే అధికారులు

**జహీరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** పట్టణంలోని రైల్వే స్టేషన్‌ను ఆదివారం సికింద్రాబాద్ రైల్వే డివిజన్ అధికారులు సందర్శించారు. రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్‌గా మార్చేందుకు ఆగస్టు 6వ తారీఖున ప్రధాన మంత్రి నరేంద్రమోడి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్‌ను సందర్శించిన వారిలో రైల్వే సీనియర్ డవిజనల్ ఇంజనీర్ కేకే బి గుప్తా, అదడిషన్ డివిజనల్ ఇంజనీర్ ఎల్ బిక్షపతి, జహీరాబాద్ స్టేషన్ మాస్టర్ మాధవ కృష్ణ, చీఫ్ కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

# దశల వారీగా అర్హులైన వారందరికీ బీసీ బంధు అందజేస్తాం

**బీసీలు సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి తన్నీరు హరీష్‌రావు**



లబ్దిదారులకు బీసీ బంధు పథకం చెక్కులను అందజేసి మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :** ఇది ఆరంభం..నిరంతర ప్రక్రియ..దశల వారీగా అర్హులైన వారందరికీ అందిస్తాం.. స్వయం ఉపాధి పొందేలా సిఎం కెసిఆర్ అందించే లక్ష రూపాయాల బీసీ బంధు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని వయోలా గార్డెన్‌లో అదివారం బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కులవృత్తుల ప్రోత్సహం కోసం లక్ష రూపాయాల గ్రాంట్ చెక్కులను నియోజకవర్గంలోని 300 లబ్దిదారులకు అందజేసి మాట్లాడారు. కుల వృత్తులను బలోపేతం చేయడానికే సిఎం కెసిఆర్ ఆలోచన చేసి వృత్తిపైన ఆధారపడిన వారందరికీ ప్రోత్సాహకంగా లక్ష గ్రాంట్ అందిస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సిఎం పని చేస్తున్నారని తెలిపారు. యాదవ, కుర్మ కులస్తులకు గొర్రెల యూనిట్లు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జడ్పీటిసి ఉమా, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చెట్ల పెంపకం ఎంతో అవసరం

ప్రజల అరోగ్య పరిరక్షణకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ అధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమానికి చెట్టు, బొట్టుగా పేరు పెట్టినట్లు తెలిపారు. ప్రజల అరోగ్య పరిరక్షణ కోసం అసుపత్రులు కట్టడం కాదు వ్యాధులు రాకుండా కాపాడుకోవడం అవసరం అన్నారు. చెట్లు పెంచడం ద్వారా అన్ని రకాలుగా ఆరోగ్య అభివృద్ధి జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. హరిత హారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి కాపాడాలన్నారు. మొక్కలు పంపిణీ చేయడం ఎంతో ముఖ్యమో వాటిని పెంచేలా చూడడం కూడా అంతే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు గుండ్ల యోగి, మల్లికార్జున్, కమిషనర్ సంపత్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

### లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీమూబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా నియోజకవర్గంలోని లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 149 మంది లబ్దిదారులకు రూ.1,49,17284 చెక్కులను పంపిణీ చేశారు. అలాగే 81 మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ రూ.21.37.500 చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



చీలపల్లి తండాలో కార్డెన్ సర్చ్‌లో ప్రజలతో మాట్లాడుతున్న డిఎస్‌పి రఘు

## గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు

**చీలపల్లితండా కర్డెన్ సెర్చ్‌లో డిఎస్‌పి రఘు**

**ఝరాసంగం, జులై 30, ప్రభాతవార్త:** మండలంలోని చీలపల్లి తండాల్లో ఆదివారం తెల్లవారు జాము పోలీసులు కర్డెన్ సెర్చ్ నిర్వహించారు. డిఎస్‌పి వి రఘుఅ ఆధ్వర్యంలో రూరల్ సిఐ నోముల వెంకటేశ్ నేతృత్వంలో ఝరాసంగం, హద్నూర్, రాయికోడ్ పోలీసు ఠాణాల ఎస్ఐలు రాజేందర్‌రెడ్డి, రామ నాయుడు, వెంకట్‌రెడ్డిల సమక్షంలో ఆయా ఠాణాల 35 మంది సిబ్బంది గ్రామంలోని ఇండ్లలో తనిఖీ చేపట్టారు. తండాలో 45 మోటారు సైకిళ్లు, 4 ఆటోల పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రఘు మాట్లాడుతూ గంజాయి సాగు చేసినా, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయిని సాగు చేస్తే రైతు భూమిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రభుత్వం అందచేసే సంక్షేమ పథకాలను ఆపేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకునేలా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ వాడకంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని, లోన్ యాప్‌లను వినియోగించరాదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సులు పొంది వాహనాలను రోడ్లపై తోలాలన్నారు. తెల్లవారు జామునే పోలీసులు పెద్ద సంఖ్యలో తండాలోకి చేరుకోవడంతో తండా ఉల్లికి పడింది. పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించేందుకు వచ్చినట్లు తెలుసుకుని ఊపరి పీల్చుకున్నారు.

# నర్సాపూర్ బిఆర్ఎస్ కంచుకోటకు కాంగ్రెస్ బీటలు వేసేనా?

**-ఎమ్మెల్యే టికెట్ రేసులో రెడ్డిలు ముందంజ**

**-ఈసారైనా బిసి అభ్యర్థికి టికెట్ ఖరారు జరిగేనా**



**నర్సాపూర్/కౌడిపల్లి, జులై 30, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోనే మెదక్ జిల్లాలోని నర్సాపూర్ అసెంబ్లీ స్థానంకు విశేషమైన గుర్తింపు ఉందని చెప్పుటలో సంశేయం లేక పోలేదు...! గడిచిన 50 యేండ్లలో 15 యేండ్లు సిపిఐ, 15యేండ్లు టిఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీల స్నేహంతో కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన నాటి నుండి బిఆర్ఎస్ పార్టీ 10యేండ్లు పాలించిన...., రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచి మంత్రి పదవికై ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత 10యేండ్లుగా అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ తన ఉనికిని కోల్పోయిన, జాతీయ పార్టీ ఏ మాత్రం అధైర్య పడకుండా రాహుల్ గాంధీ పార్టీ పగ్గాలు చేపట్టిన నాటి నుండి పార్టీలో పలు మార్పులు చేసి, పిసిసి అభ్యర్థులను మంచి అనుభవం ఉన్న నాయకులకు అంటగట్టిన విషయం మన రాష్ట్ర పిసిసి అభ్యర్థి రేవంత్ రెడ్డిని చూస్తేనే తేలుస్తుంది. రేవంత్ రెడ్డి పార్టీ శ్రేయస్సుకోసం పాటుపడుతున్న విషయాలను గమనించి, ఎంతో మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ బిఆర్ఎస్ కంచుకోటకు బీటలు వేయగలరా....? అనే ప్రశ్న మేధావులు మదిలో మెదులుతుంది. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటి వరకు టికెట్ కోసం ఆశిస్తున్న అభ్యర్థులు రెడ్డి, బిసి వర్గం హోరాహోరి ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమ సమయం నుండి ఎన్నో సంఘసేవ కార్యక్రమాలు చేసి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ఆశించి భంగపడిన సోమన్నగారి లక్ష్మి రవిందర్ రెడ్డి 2018లో బిసి గళంతో బిఎస్పీ పార్టీలో చేరి నర్సాపూర్ అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన విషయం విధితమే. కాగా రాహుల్ గాంధీ ఎప్పటికప్పుడు తెలంగాణ రాష్ట్రంలో జరుగు తున్న పార్టీల పరిణామాల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సోమన్నగారి లక్ష్మి రవిందర్‌రెడ్డి దంపతులకు ఆహ్వానం పల్కిన వెంటనే మరో ఆలోచన చేయకుండా నేరుగా ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుని, పార్టీ శ్రేయస్సుకోసం ఆహర్నిశలు కృషి చేసిన సోమన్నగారి లక్ష్మిఅక్క రెండవ దశ కరోనా వైరస్ కోరలో హఠాత్మరణం పొందినారు. అప్పటినుండి సోమన్నగారి రవిందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ క్రియశీల సభ్యత్వంతో యువకులను ఐక్యంగా చేర్చి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఇప్పించి చురుకుగా పనిచేస్తున్న తనకు ఎమ్మెల్యే టికెట్ రాహుల్ గాంధీ చలువతో వచ్చితీరుతుందని సోమన్నగారి రవిందర్ రెడ్డి ధీమ వ్యక్తం చేస్తున్నారు. కాగా నేడు నర్సాపూర్ నియోజక వర్గం నుండి గాలి అనిల్ కుమార్‌కు కాంగ్రెస్ నుండి టికెట్ ఖరారు చేసినట్లు రోమర్‌లు వినిపిస్తున్నాయి. నర్సాపూర్ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశించి పలు సంఘ సేవ కార్యక్రమాలు చేస్తున్న ఆవుల రాజీరెడ్డి ఈ విషయం జీర్ణించుకోలేక ప్రత్యక్షంగా గాలి అనిల్‌కుమార్‌పై విమర్శల జల్లులు కురిపించగా, కాంగ్రెస్ అధిష్ఠానం రాజీరెడ్డికి క్రమశిక్షణ రహితం కింద మెమో ఇచ్చినట్లు అందరికి తెసిన విషయమే. కాంగ్రెస్ పార్టీ నుండి బిసి వర్గం నుండి ఎన్నో సంవత్సరాలుగా పార్టీ శ్రేయస్సుకు కష్టపడుతున్న రెడ్డిపల్లి ఆంజనేయులుకు మాజీ మంత్రి దామోదర్ రాజ నర్సింహ్మా అండదండలతో ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ప్రచారాం చేసుకుంటున్నట్లు పుకారులు ఉన్నాయి. నర్సాపూర్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఆశించే వారిలో నల్గురు ప్రముఖ నాయకులు ముందుండుటంతో రేవంత్‌రెడ్డికి తలనొప్పిగా మారి ఆది ష్ఠానం దేశాల మేరకు వదిలేస్తే టికెట్ ఎవర్ని వరిణిస్తుందో తెలియని ఆయోమైయంలో కార్యకర్తలు వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చినట్లు పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

### భూనిర్వాసితులకు అండగా కాంగ్రెస్ పోరాటం

**-కాంగ్రెస్ లీగల్‌సెల్ నేత, హైకోర్టు న్యాయవాది సాజిద్‌బేగ్**



మాట్లాడుతున్న కాంగ్రెస్ లీగల్‌సెల్ నేత సాజిద్‌బేగ్

**వర్గల్, జులై 30 (ప్రభాతవార్త):** భూ నిర్వాసితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని కాంగ్రెస్ లీగల్‌సెల్ నేత, హైకోర్టు న్యాయవాది సాజిద్‌బేగ్ పేర్కొన్నారు. ఆదివారం వర్గల్ మండలం అవుసులోనిపల్లి గ్రామం వద్ద భూనిర్వాసితులు నిర్వహిస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించి ఆయన మాట్లాడారు. గత 38 రోజులుగా నిర్వాసితులు ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన కరువైందని స్పష్టం చేశారు. వర్గల్ పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలో నిర్వాసితుల పక్షాన స్టే కొనసాగుతున్నప్పటికీ పరిశ్రమల శాఖ వాటిని పట్టించుకోకుండా పనులు చేస్తున్నట్లు ఆరోపించారు.అంతేకాకుండా ప్రభుత్వం పేద భూములతో వ్యాపారం చేస్తుందని, భూనిర్వాసితులకు రూ.6 లక్షల నుండి రూ.10 లక్షల వరకు చెల్లిస్తుండగా 59 జిఓ ప్రకారం గజానికి రూ.2వేలు వసూలు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. వర్గల్ ప్రాంతంలో సైతం దశాబ్దాల కాలంగా నివాసం ఉంటున్న వారి ఇళ్ళను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెప్పారు. అయితే కాళ్ళకల్‌లో 8 మంది పేదల గృహాలు పోలీసుల అండతో ప్రభుత్వం కూల్చివేయగా వారికి అండగా కాంగ్రెస్ న్యాయ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఎలాంటి డబ్బులు వసూలు చేయకుండా ప్రభుత్వం పేదలకు 58 జిఓ ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తూ పూర్తి హక్కులను వారికి కల్పించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన బాధితులతో పాటు 59 జిఓ ప్రకారం డబ్బులు వసూలు చేస్తున్న బాధితులతో కలిసి సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. కలెక్టర్ నుండి సైతం స్పందన రానిపక్షంలో కోర్టులో న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాగనోళ్ళ మోహన్, మాజీ ఎంపిటిసి గుర్రాల యాదయ్య, నేతలు డాక్టర్ వహీద్, గోవర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కిషన్‌గౌడ్, నందు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరీష్‌రావు

## బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రాం రాం

**సిద్దిపేట రూరల్, జులై 30, ప్రభాతవార్త :**

సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామానికి చెందిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అర్వపల్లి గోపినాథరెడ్డి, బిజెవైఎం సిద్దిపేట మండల కార్యవర్గ సభ్యుడుతో పాటు బూత్ కమిటీ అధ్యక్షులు కంతుల లక్ష్మణ్, టౌన్ ఎస్సీ సెల్ కార్యదర్శి గ్యార రాజు, కాంగ్రెస్ నాయకులు పల్లెపు శ్రీనివాస్ తదితరులు అయా పార్టీలకు రాంరాం చెప్పి అదివారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, జడ్పీటిసి శ్రీహరిగౌడ్, రూరల్ వైస్ ఎంపిపి శేరిపల్లి యాదయ్య, సర్పంచ్ ఎలా దేవయ్య, నర్సింహులు, పరమేశ్వర్‌గౌడ్, రమేష్, ప్రవీణ్, చందు, చంద్రం తదితరులు పాల్గొన్నారు. అలాగే సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని చిన్నకోడూరు మండలం గంగాపూర్, సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి, ఎల్లుపల్లి, వెలకటూర్, మల్యాల, నంగునూర్ మండలం పాలమాకుల, సిద్దిపేటకు చెందిన పలువురు స్వేరోస్‌లు మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఆంధ్రా, కలకత్తా, మహారాష్ట్రకు చేపలు ఎగుమతి

**సిద్దిపేట చేపలకు జాతీయ మార్కెట్‌లో డిమాండ్ : మంత్రి హరీష్‌రావు**



మత్స్యకార్మికులతో మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రా, కలకత్తా, మహారాష్ట్రకు సిద్దిపేట చేపలు ఎగుమతి చేసే స్థాయికి రావడంతో సిద్దిపేట చేపలకు జాతీయ మార్కెట్‌లో డిమాండ్ పెరిగిందని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో మత్స్యకారులు చేపలతో మంత్రి హరీష్‌రావును కలిసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో యేడాది పొడవునా చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలలో పుష్కలంగా నీరు ఉండడంతో పాటు ఉచితంగా కోట్లాది చేప పిల్లలను పంపిణీ చేయడంతో జిల్లాలో చేపల ఉత్పత్తి పెరిగిందన్నారు. ఒక నాడు ఇతర ప్రాంతాల నుంచి చేపలను దిగుమతి చేసుకుంటే నేడు బిఆర్ఎస్ పాలనలో రంగనాయకసాగర్‌తో పాటు నియోజకవర్గంలోని పలు చెరువుల్లో పట్టిన చేపలను పశ్చిమబెంగాల్, కలకత్తా, మహారాష్ట్రలోని చంద్రాపూర్, ఎపి లోని విజయవాడ, రాజమండ్రి, కాకినాడకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామన్నారు. కిలో నుంచి దాదాపు 12 కిలలో ఉన్న చేపలు ఉన్నాయని డిమాండ్ మరింత బాగుందని మత్స్యకార్మికులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ జహీరాబాద్ నిర్వహించిన ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** పట్టణంలోని వసంత్ విహార్ కాలనీలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్ స్వచ్ఛ్ జహీరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సూర్తితో ఢిల్లీ వసంత్ జహీరాబాద్ పట్టణంలో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని వసంత్ విహార్ కాలనీలో ఢిల్లీ వసంత్ తన బృంధం సభ్యులతో కలిసి చెత్తాచెదారాన్ని తొలగించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఢిల్లీ వసంత్ కాలనీ వాసులకు సూచించారు. కార్యక్రమంలో బిల్లీపురం మాధవరెడ్డి, మచ్చేందర్, ఎల్ జనార్ధన్, స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.



వసంత్ విహార్ కాలనీలో మురుగు కాల్వలను శుభ్రం చేస్తున్న ఢిల్లీ వసంత్

# పోతారం(ఎస్)గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు

**హుస్నాబాద్,జులై30,ప్రభాతవార్త :** భూమిలేని నురుపేదలు ఉన్న తమ గ్రామాన్ని హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీలో కలిపి తమను ఆగం చేయొద్దంటూ గ్రామస్థులు ఆందోళన నిర్వహించి ధర్నా చేపట్టారు.మున్సిపాలిటీలో విలీనం చేసిన పక్షంలో గ్రామస్థుల ఉపాధిహామీ పథకం పోయి కూలీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటారని దీంతో పాటు అనేక పన్నులు వేసి పీక్కుతింటారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు.గ్రామసర్పంచ్ బత్తిని సాయిలు,ఎంపిటిసిసభ్యులు బొమ్మగాని శ్రీనివాస్‌లు ప్రజలకు మద్దతుగా నిలిచారు.పోతారం(ఎస్)గ్రామంలో 50శాతం మంది భూమిలేని నిరుపేదలు ఉంటారని ఏడాదికాలంగా తాము మొరపెట్టుకుంటున్నప్పటికి జిల్లా కలెక్టర్‌కు స్థానిక శాసనసభ్యులు వొడతెల సతీష్‌కుమార్ నివేదిక ఇచ్చారని ఇవి తప్పుడు ప్రతిపాదనలు అని ఇక్కడి ప్రజల అంగీకారం ఏమాత్రం లేదని వారు విన్నవించుకుంటున్నారు.ఇదిలా ఉండగా ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్‌ను గ్రామస్థులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ంలో కలసి వినతి పత్రం అందించగా ప్రజల అభిష్ట మేరకు తాను ఏకీభవిస్తున్నానని,వారి అభిప్రాయాన్ని గౌరవించి పోతారం గ్రామం మున్సి పాలిటీలో విలీనం చేయకుండా సహకరిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.దొంతరవేణి శ్రీనివాస్, ఆలేటి ఈశ్వర్‌రెడ్డి, బత్తిని లక్ష్మి,గీకురు నాగరాజు, సరిత, రవి, ఎల్లయ్య, లలిత, శ్రీనివాస్,రాములు,మణెమ్మ,మోహన్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న దృశ్యం

## పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : మంత్రి తలసాని



మారేడ్‌పల్లి మంత్రి తలసాని నివాసంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన నిర్వహిస్తున్న మంత్రి తలసాని

అడ్డగుట్ట, జూలై 30 ప్రభాతవార్త: పరిశు భ్రతను పాటించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో పరిసరాల పరిశుభ్రతపై పలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో అధికంగా అంటు వ్యాధులు ప్రబలుతాయని వ్యక్తం చేశారు. అందు వల్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచ డంతో రోగాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్, ఎంటమాలజీ ఎస్ఈ.దుర్గాప్రసాద్, ఏఈ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో జీవించాలి : శ్రీగణేష్



జేపి నగర్‌లో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,జూలై 30 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బోనాల ఉత్సవా లను పురస్కరించుకొని ఆదివారం ఈస్ట్ మారేడ్‌పల్లి జేపి నగర్‌లోని అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన బోనాల వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాల న్నారు. అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరు తాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సనాధి భవానీ, సనాధి శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, రాజు యాదవ్, రాజు గౌడ్, విక్కీ, శరత్, బిక్షపతి, లోకేశ్ పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**నాగులూరి సాయిబాబా**

సికింద్రాబాద్, జూలై 30 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గంతో పాటు తెలంగాణలోని అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ప్రముఖ సంఘ సేవకుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా తెలిపారు. చిలకలగూడలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావు ఠాక్రేను కలిసి సికింద్రాబాద్ నియోజక వర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు వివరిం చారు. కంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండే సికింద్రాబాద్ నియో జకవర్గంలో కాంగ్రెస్ కార్యాకర్తల, పార్టీకోసం అంకితభా వంతో పనిచేసే పటిష్టమైన వ్యవస్థ ఉన్నప్పటికి గతంలో ఇతర పార్టీలు సికింద్రాబాద్‌ను సాధించుకున్నాయని అన్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలోను,నియోజవర్గంలో పరిస్థితులు భారీగా మారాయని, అధికార పార్టీపట్ల తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని కాంగ్రెస్ ఇంచార్జీకి తెలిపామని చెప్పారు. క్షేత్రస్థాయిలో లోపాలను సరిదిద్దుకోవడంతోపాటు క్యాడర్‌ను మరింత పటిష్టపర్చి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలతో కలిసి సమన్వయంలో పనిచేస్తామని నాగులూరి సాయిబాబా తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



జూబ్లీహిల్స్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా నియమించబడ్డ సునీతరావును అభినందిస్తున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్

యూసుఫ్‌గూడ, జూలై 30, ప్రభాతవార్త : ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీ ఎమ్ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలిగా ఎమ్ సునీతారావు, నియమిం చబడ్డ సందర్భంగా మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన ఆమెను అభినందించారు.తాను పార్టీలో చేసిన సేవలను గుర్తిం చి తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌కు డిసిసి సికింద్రాబాద్ అధ్యక్షులు అనీల్‌కు మార్ యాదవ్‌కు జూబ్లీహిల్స్ మాజీ శాసన సభ్యులు పి విష్ణు వర్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కవిత, షేక్‌పేట్ అధ్యక్షులు సత్యనారాయణ, సిహెచ్ రమేష్, నవీన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



మెహిదీపట్నం పోచమ్మబస్తీ అంబేద్కర్ విగ్రహానికి 44 వారాలుగా పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న టిఎన్జీవో విద్యశాఖ అధ్యక్షులు కెఆర్ రాజ్‌కుమార్, రవీందర్, వెంకటేశ్, మహేష్‌గౌడ్, శ్రీహరిగౌడ్, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి బోనాల ఉత్సవాలు ప్రతీకలు



బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు

చిక్కడపల్లి, జూలై 30 ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి బోనాలు ఉత్సవాలు ప్రతీకలుగా నిలుస్తాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్కులో తెల్ల ఉప్పలమ్మ ఆలయంలో బోనాలు ఉత్సవాలు అధ్యక్షుడు ఎ.వెంకటకృష్ణారావు(బబ్లూ) ఆధ్వ ర్యంలో ఘనంగా జరిగాయి.ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, ఆలయ కమిటీ ప్రతినిధులు దామోదర్‌రెడ్డి, ఎంఎన్ఆర్.రావు, వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.రమేశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, కోశాధికారి సునీల్, ఉపాధ్యక్షుడు ఆర్.సంతోష్‌గౌడ్, సునీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీఉప్పలమ్మ దేవాలయంలో బోనాలు ఉత్సవాలు**

గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్‌లోని లక్ష్మీఉప్పలమ్మ దేవాలయం ఆదివారం బోనాలు ఉత్సవాలు నిర్వాహకులు వై.సం జీవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పూర్వ లోకసభ సభ్యుడు ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వఇంచరు. బిజెపై ఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, కాంగ్రెస్ పార్టీ సికిం ద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సోనమ్, దీపా కుమారి, శరణ్య, నగర కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రంశంక్,బిఎస్. కృష్ణ యాదవ్, సాయి సెక్యూరిటీస్ అధినత స్వామిరెడ్డి, నిర్వాహకులు సోనమ్, దీపాకుమారి,శరణ్య, ఎంఎన్.రాధ, ఎంఎన్.పద్మ, ఎస్.భా నుమతి,ఎంఎన్.పవన్, ఎల్.విజయకుమార్, టి.సతీష్‌కుమార్, ఎంఎస్.ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయం

**ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్**

చిక్కడపల్లి,జూలై 30 ప్రభాతవార్త: స్వచ్ఛంద సంస్థల సేవలుప్రశంసనీయమని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ రాష్ట్ర అధ్యక్షుడు మీలా జయదేవ్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎన్జీఓస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సూట్స్ కేర్ నెట్‌వర్క్, అక్షర ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మీరా జయదేవ్‌మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలు అన్నీ ఒకేవేదికను ఏర్పాటు చేసుకుని సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఎన్జీఓస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఐక్యంగా పనిచేస్తూ సమాజసేవకు కృషి చేయాలని అన్నారు. రక్తదానంచేసిన వారికి, సూట్స్ కేర్ సంస్థ ఇచ్చే రూ.3లక్షల ఇన్స్యూరెన్స్ ఆవశ్యకత, రూరల్ డెవలప్‌మెంట్, సిఎస్ఆర్ ఫండ్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాజెక్టల నిధులు, విధులు, మార్గాలు, నాబార్డు నిధులు, మార్గాలు, సిఎస్ఆర్ ఫండ్స్ డాక్యుఎంటేషన్, ఆడిట్‌పై డాక్టర్ సోమశేఖరరెడ్డి, ప్రొఫెసర్ భవానీ శంకర్, ఐలా ఈశ్వరయ్య, కె.నిమ్మయ్య, చక్రవర్తి, సీమాఖాన్ అవగాహన శిక్షణ ఇచ్చారు. సదస్సులో కొమర్రాజు వాసుదేవ్, ఆర్.వెంకటరెడ్డి, మద్ది రాజలింగంగౌడ్, సోల్లేటి ఉపేంద్రాచారి, వేణుగోపాల్‌రెడ్డి, స్వప్నకిషోర్, నాగరాజు, సుధాకర్, మధుసూన్‌రెడ్డి, మున్నంగి నాగిరెడ్డి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనారిటీ కమిషన్ వైస్‌చైర్మన్‌గా శంకర్ లూక్ నియామకం

చిక్కడపల్లి, జూలై 30 ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ మైనారిటీస్ కమీషన్ వైస్‌చైర్మన్ శంకర్ లూక్‌ను నియమిస్తూ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఓమర్ జలీల్ ఉత్తర్వులు జారీ చేశారు. రామ్‌నగర్ డివిజన్‌కు చెందిన శంకర్‌లూక్ ఈ పదవీలో మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ తెలంగాణ మైనారిటీ కమిషన్ వైస్‌చైర్మన్‌గా శంకర్‌లూక్ నియామకాన్ని ధృవీకరిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. రెండు రోజుల్లో శంకర్ లూక్ బాధ్యతలను స్వీకరించే అవకాశం ఉంది. తనకు కమిషన్ వైస్‌చైర్మన్‌గా రెండవసారి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, ఎమ్మెల్సీ కవితలకు ధన్యవాదాలు తెలిపారు. కమిషన్ వైస్‌చైర్మన్ మరోసారి రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తానని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు.

## చిక్కడపల్లి పోలీసుస్టేషన్ కొత్త సిఐగా పిడమర్తి నరేశ్



చిక్కడపల్లి, జూలై 30 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుస్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా 2009 బ్యాచ్‌కు చెందిన పిడమర్తి నరేశ్‌ను నియమిస్తూ నగర పోలీసు కమిషనర్ సీవీ.ఆనంద్ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్‌ను స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. నూతన ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన పిడమర్తి నరేశ్ మొదట చాదర్‌ఘాట్, నారాయణగూడ, ఎస్ఆర్.నగర్ ట్రాఫిక్‌గా విధులు నిర్వహించి ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతిపై ఉమెన్ సేఫ్టీ వింగ్ తర్వాత చిక్కడపల్లి పోలీసుస్టేషన్ డిఐగా సమర్దవంతంగా విధులు నిర్వహించారు. అనంతరం బదిలీపై సెక్రటేరియట్ లేక్ పోలీసుస్టేషన్ డిఐగా బదిలీ అయిన అనంతరం ప్రస్తుతం చిక్కడపల్లి పోలీసుస్టేషన్ సిఐగా బదిలీ అయ్యారు. గతంలో డిఐ చిక్కడపల్లిగా నరేశ్‌కు ఈ ప్రాంతంపై కొంత అవగాహన ఉంది. ఈ సందర్భంగా పిడమర్తి నరేశ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో తనవంతు కృషి చేస్తానని, ప్రజలు కూడా పోలీసులు తీసుకునే ప్రతి చర్యకు సంపూర్ణ సహకారాన్ని అందించాలని సూచించారు.

**చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా వీరేశం**

చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ కొత్త ఇన్‌స్పెక్టర్‌గా ఎం.వీరేశంను నియమిస్తూ నగర పోలీసుకమిషనర్ సీవీ.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల సతీష్‌ను ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు మల్టీజోన్-2కు సరెండర్ చేశారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిం చడానికి ప్రత్యేక దృష్టిని సారిస్తానని, ప్రధానంగాఆర్టీసిక్రాస్‌రోడ్స్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ చిక్కులు అధిగమించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు.

## ఒయు నూతన ఇన్స్‌పెక్టర్‌గా ఆంజనేయులు



తార్నాక, జూలై 30 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ నూతన ఇన్స్‌పెక్టర్‌గా ఆంజనేయులు నియమితులయ్యారు. ఓ.యూలో అదనపు ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయును ఇక్కడే ఎస్‌హెచ్ఓగా నియమితులయ్యారు. ఇక్కడ ఇన్స్‌పెక్టర్‌గా మేనెలలో విధినిర్వహణలో చేరిన జె.భాస్కర్ బేగంపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఇన్స్‌పెక్టర్ భాస్కర్ కేవలం రెండు నెలల 10రోజులు మాత్రమే సిఐగా కొనసాగారు.

## నమ్మకాల్ని మార్చుకోవడం సాధ్యమే : రాంచందర్

సైఫాబాద్, జూలై 30 ప్రభాతవార్త: మన జీవితాలను రూపొందించుకోవడంలో నమ్మకాలు ముఖ్యమైన పాత్రను పోషిస్తాయని జీవిత గమనాన్ని ప్రగతి ప్రధాన నడపడంలో కీలకమైనవని అని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సైఫాబాద్‌లో నిర్వహించిన 'చేజింగ్ బిలీఫ్స్' అనే అంశపై సైకాలజిస్టులకు జరిగిన శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. నమ్మకం అంటే ఏదైనా నిజం లేదా వాస్తవమైనది అంగికరించడం, ఇది మన విశ్వాసాల్ని, మన అవగాహనలను, వైఖరులను, ప్రవర్తలను ప్రభావితం చేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత అనుభవాలు, పెంపకం, విద్య, సంస్కృతి, మత పరమైన బోధనలు వివిధ ప్రభావాలకు గురికావడం ద్వారా ఏర్పడతాయన్నారు. మన ఆలోచనలు, భావోద్వేగాలు చర్యలను ప్రభావితం చేస్తాయని, కొన్ని నమ్మకాలు సానుకూలంగా, శక్తివంతంగా ఉన్నప్పటికి మరికొన్ని మన ఎదుగదలకు ఆనందాలను పెంపొందించడానికి ఉప యోగపడతాయన్నారు. సానుకూల దృక్పథంతో ముందుకెళ్ళినట్లేయితే ఉన్నత శిఖరాలను అధిగమించవచ్చునని, వ్యతిరేక ఆలోచనలతో మన అభివృద్ధికి అవరోధాలు ఏర్పడతాయని ఆయన చెప్పారు. అయితే నమ్మకాలు దృఢమైనవి లేదా మార్చలేనివి కావని, పాత నమ్మకాలు ఇకపై మీ విలువలు లక్ష్యాలకు అనుగుణంగా ఉండకపోతే వాటిని వదిలివేయడం మంచిదన్నారు. సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంస్థ తెలంగాణ సైకాల జిస్ట్స్ అసోసియేషన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులు ఎ.వి.శాం తి, ఎస్.నాగలక్ష్మి, జె.కనకదుర్గ, డాక్టర్ ఈశ్వర్, కల్నల్ హారిస్‌శంకర్‌దాస్, ముర్తుజా, రాధిక, శైలజ పిల్లుట్ల, జైనాబ్ జౌకర్, మెహ్రాన్ తస్నిం పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, జూలై 30 ప్రభాతవార్త : విద్యుత్ తీగలకు అడ్డుతగలుతున్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా సోమవారం(31-07-2023) బహదూర్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేం దర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 11కెవి బహా దూర్‌పల్లి ఫీడర్ పరిధిలోని సాయినాథ్‌సోసైటీ, బహా దూర్‌పల్లి ఎక్స్‌రోడ్స్ తదితర ప్రాంతాలలో ఉదయం 9గం టల నుండి మధ్యాహ్నం 1గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియోగదా రులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## వివిఎన్ఆర్‌విజెఐఇటిలో ఉచిత కంటి శిబిరం

నిజాంపేట, జూలై 30 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిఎన్ఆర్‌విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆవరణలో టీచింగ్, నాన్‌టీచింగ్ విద్యార్థుల కోసం సోలీస్ ఐ కేర్, క్లోవ్ డెంటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరం సుమారు 600మంది విద్యార్థులు, ఉపాధ్యా యులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈసంద ర్భంగా ప్రిన్సిపాల్ డా.సిడి.నాయుడు మాట్లాడుతూ తమ కళాశాల ఇటువంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తుం దని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్వాన్స్ మెంట్ డా.పద్మశాయ, డా.చెన్నకేశవరావు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



అమ్మవారి ఆలయం వద్ద ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట, జూలై 30 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మేయర్ కొలన్ నీలాగోపా ల్‌రెడ్డితో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, సిరిసంప దలు, ఆయురారోగ్యలతో ఉండాలని అభిలషించారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ ఆగం పాండుముదిరాజ్, కార్పొ రేటర్లు, కో-ఆప్షన్‌సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు.

## కోకరివాడిలో వైభవంగా శివ పురాణం



హోమంలో పాల్గొన్న వ్యాపార వేత్త టిప్పు సోనీ

చార్మినార్,జూలై 30 ప్రభాతవార్త : అధిక మాసం సందర్భంగా ఆదివారం పాతబస్తీ కోకరివాడిలో వ్యాపార వేత్త టిప్పు సోనీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ శివ పురాణం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ శివ పురాణం నిర్వాహకులు,వ్యాపార వేత్త టిప్పు సోనీ మాట్లాడుతూ అధిక మాసం సందర్భంగా కోకరివాడిలో శ్రీ శివ పురాణం,హోమం,అన్న ప్రసాదం కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందని తెలిపారు.టిప్పు సోనీ కుటంబ సభ్యులు,వినయ సోనీ,విష్ణు సోనీతో పాటు వందలాది మంది భక్తులు శ్రీ శివ పురాణంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి ఎన్నికల నిర్వాహణ కమిటి చైర్మన్ ఈటెల రాజేందర్‌ను కలిసిన బిజెపి నాయకులు



మైలార్‌దేవ్‌పల్లి,జూలై 30 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదన్ బిజెపి పార్టీ కార్యాలయం నుంచి డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన బిసి నాయకులు, కార్యకర్తలు కలిసి నాగోల్‌లో జరిగిన రాష్ట్ర బిజెపి ఎన్నికల నిర్వాహణ కమిటి చైర్మన్,ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆత్మీయ సత్కారం కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.కార్పొరేటర్ తోకల శ్రీనివాస‌రెరెడ్డితో పాటు బిజెపి నాయకులు రాష్ట్ర బిజెపి ఎన్నికల నిర్వాహణ కమిటి చైర్మన్,ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను శాలువ కప్పి సన్మానించారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన బిజెపి నాయకులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంటిఎఆర్ యూనియన్ అధ్యక్షులుగా మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలి : ఎమ్మెల్యే వివేకానంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

జగద్గిరిగుట్ట, జూలై 30 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఎంటిఎఆర్ కంపెనీలో ఆగస్టు 3న జరగ బోయే యూనియన్ ఎన్నికల్లోన్ల బిఆర్‌టియు అనుబంధ సంస్థ తరపున పోటీ చేస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ బిఆర్ ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖ ర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వివేకా నంద్ పిలుపునిచ్చారు. ఆదివారం వైఎంస్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్మిక సోదరులకు అన్ని విధాలఉగా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీసవేతన బోర్డు చైర్మన్ నారాయణ, బిఆర్‌టియు రాష్ట్ర నాయకులు రవి సింగ్, ఇఎస్ఐ బోర్డు సభ్యుడు కె.వి.రమణారెడ్డి, జిల్లా బిఆర్‌టియు అధ్యక్షులు ప్రభాకర్, ఎంటిఆర్ బిఆర్‌టియు యూనియన్ సెక్రటరీ ఎం.రాజయ్య, సత్యప్రసాద్, నాంచారయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## ఎఐబిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కౌన్సిలర్ శంకర్‌నాయక్



నూతన కార్యవర్గంతో ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్

దుండిగల్, జూలై 30 ప్రభాతవార్త : ఆల్ ఇండియా బంజార సేవాసంఘ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కౌన్సి లర్ శంకర్‌నాయక్ ఏకగ్రీ వంగా ఎన్నికైయ్యారు. అది వారం పోచారంలో జిల్లా ఇన్‌చార్జి దేవిదాస్‌రాథోడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి తెలంగాణ అధ్యక్షులు రాంచందర్‌నాయక్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బంజార హక్కుల సాధనకు, అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు నానవత్ రెడ్యానాయక్, ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్‌తో పాటు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దీప్‌లాల్‌చౌహాన్, సుమన్‌రాథోడ్, సుభాష్‌రాథోడ్, బాలాజీనాయక్, నానునాయక్, సోమ్లాల్, బంజార సేవసంఘ్ నాయకులు పాల్గొన్నారు.

## భావి పౌరులలో సామాజిక బాధ్యత పెంచేందుకు కృషి

**కోకాపేట్ కౌన్సిలర్ విజయ్‌బాబు**



కోకాపేట్‌లోని పార్కులలో చెత్తను తొలగిస్తున్న మలేహు స్కూల్ విద్యార్థులు

నార్సింగి, జూలై 30 ప్రభా తవార్త : భావి భారత పౌరులలో సామాజిక బాధ్య తను పెంచేందుకు మలేహు ఎ ా ం ి ్ శ ా ల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయ మైందని కోకాపేట కౌన్సిలర్ విజయ్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం కోకాపేట్‌లోని మలేహు స్కూల్‌కు చెందిన విద్యార్థులు పార్కులు, రోడ్లపై ఉన్న చెత్తను పారలు, గంపలు పట్టుకొని తొలగించారు. అలాగే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయ్ బాబు మాట్లాడుతూ నేటి చదువులలో సారం తగ్గిపోతుండడం బాధాకరమన్నారు. మా తండ్రులు మా చిన్నతనంలో చదువు-సంధ్యా, విద్యా-బుద్ధులు నేర్పిం చాలని బడులకు పంపించే వారని, ఇప్పుడు తల్లిదండ్రులు మా బిడ్డకు ఫస్ట్‌ర్యాంక్ వచ్చేలా చదువు చెప్పాలని ఉపాధ్యాయులను కోరుతున్నారన్నారు. విద్యార్థులలో చదువుతో పాటు సామాజిక స్పృహ కూడా పెంచాల్సిన బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని విజయ్‌బాబు కోరారు. ఒక్కో విద్యార్థిలో ఒక్కో ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితం వస్తుందన్నారు. తల్లిదండ్రులు తమకిష్టమైన చదువులు చదివించకుండా తమ బిడ్డలకు ఆసక్తి ఉన్న చదువులు చదివిస్తేనే అద్భుతంగా రాణిస్తారన్నారు. చదువుతో పాటు ఆట,పాటలు సామాజిక బాధ్యతలు, హక్కులపై కూడా అవగాహన పెంచాల్సిన బాధ్యతను పాఠశాలలు తీసుకోవాలని విజయ్‌బాబు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల శ్రమదానంను కోకాపేట గ్రామ ప్రజలు ప్రశంసించారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలను గుర్తించి తొలగించాలి: ఎమ్మెల్యే సూచన

హైదరాబాద్, జూలై 30 ప్రభాతవార్త: కాలనీల్లో, వివిధ వీధుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను గుర్తించి వాటిని తొలగించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించాలని, వ్యర్థాలను నిర్లక్ష్యం చేయరాదని, తడి, పొడి చెత్తలను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ఆయన సూచించారు. ఆదివారం అంబర్‌పేట డివిజన్‌లోని డిడి కాలనీలో సామాజిక సేవకురాలు కవితరావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడంపై చేపట్టిన చైతన్య కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి సమతుల్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న కవితారావు, ఆమె బృందాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం వారు డిడి కాలనీలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి, మరింత బాగా పనిచేయాలని కోరారు.

## వర్షాలు, వరదల్లో నష్టపోయిన వారిని ఆదుకోవాలి

సైఫాబాద్, జూలై 30 ప్రభాతవార్త: ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలతో నష్టపోయిన అన్ని రకాల బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. వర్షాలు, వరదలు వల్ల సర్వసం కోల్పోయిన బాధితులకు, మృతి చెందిన వారి కుటుంబాలను, రైతులను, వ్యాపారులను, రైతుకూలీలను అందరిని ఆదుకోవాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ మేరకు లేఖలు రాయడం జరిగింది. రైతులకు ఉచితంగా ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని, అలాగే ఇతరులతోపాటు కొంత మేరకు ఆర్థిక సహాయాన్ని కూడా అందించాలని ఆయన కోరారు.

## దాశరథి, సినారెల కమనీయ కవితావారసుడు వడ్డేపల్లి కృష్ణ

**తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**



డాక్టర్ వడ్డేపల్లి కృష్ణను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, జూలై 30 ప్రభాతవార్త: దాశరథి, సినారెల కమనీయ కవితావారసుడు వడ్డేపల్లి కృష్ణ అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ఆ మహనీయుల మాదిరిగానే వడ్డేపల్లి కృష్ణ లలితగీతాలు, సినీగీతాలు, రూపకాలు, గజళ్ళు రచించి రచించారని అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కళావేదికపై తెలుగు భాషా చైతన్య సమితి అధినేత బడేసాబ్, పాలడుగు నాగయ్య కళాపీఠం, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రసిద్ధ సాహితీవేత్త, సినీకవవి, దర్శకులు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణకు దాశరథి స్మారక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ప్రముఖ కవి, విమర్శకులు ఘంటా మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. దాశరథి జీవితం-కవిత్వం గురించి తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం , సినారె సాహితీ వైశిష్ట్యంపై తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ ప్రసంగించారు. 'గానకోకిల వికె.దుర్గ తన గానంతో దాశరథి, సినారె పాటలను ఎంతో శ్రావ్యంగా గానం చేశారు. డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించిన 'దాశరథి గీతాన్ని' భావయుక్తమైన గజళ్ళను ఎంతో ఆర్ద్రంగా గానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించి డాక్టర్ వడ్డేపల్లి కృష్ణను సత్కరించాల్సిన అవసరం ఉందన్నారు. వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ ఉద్యమస్ఫూర్తిని, సినారె కవితాదీప్తిని బాల్యం నుంచే గ్రహించి, అనుసరించి వారి సాహిత్యంతో పాటు సాన్నిహిత్యాన్ని పొందగలిగానన్నారు. సభకు ముందు కవిసమ్మేళనాన్ని రాధా కుసుమ నిర్వహించి ఆపై అతిథుల్ని, కవుల్ని సత్కరించారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్, జూలై 30 ప్రభాతవార్త :** రాయపోల్ మండల పరిధిలోని రామారం గ్రామానికి చెందిన మాసన్‌పల్లి ఎల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. కార్యక్రమంలో నాయకులు జాల దుర్గ, ప్రసాద్, రెడ్డబోయిన కనకరాజు, హన్మంత్, గణేష్, బక్కోళ్ల దుర్గయ్య, హన్మంతు, ఎల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలను తొలగిస్తూ నిల్వనీటిని పారబోయండి : మున్సిపల్ చైర్‌పర్సన్



నిల్వనీటిని పారబోస్తున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్, జూలై30, ప్రభాతవార్త :** వర్షాకాల సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తగా ప్రతీ ఒక్కరూ జాగ్రత్త చర్యలు తీసుకుంటూ ముందడుగు వేయాలని హుస్నాబాద్ మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పట్టణంలోని వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని పలు వార్డుల్లో చైర్‌పర్సన్ పలు గృహాలను పరిశీలిస్తూ నీటినల్వలను గుర్తించి అవి పారబోసారు. అలాగే పూలకుండీలను సక్రమంగా అమర్చి పిచ్చిమొక్కలను ఇంటి పరిసరాల్లో పేరుకుపోయి తీగల్లా పేనవేసుకుపోగా వాటిని తొలగించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఎలాంటి రోగాలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వార్డు ప్రజలకు సూచించారు. ప్రస్తు వర్షాకాల సీజన్‌లో చికున్‌గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశముందని అన్నారు. ఈ విషయంలో ప్రజలు తమ సమయాన్ని వారానికి ఒకసారి పదినిమిషాల పాటు కేటాయించాలని సూచిస్తూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆకుల రజితవెంకన్న అన్నారు. మున్సిపల్ సిబ్బంది గడిపె సారయ్య, పున్న సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్‌కుమార్

**హుస్నాబాద్ రూరల్, జూలై30, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలో ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మరణించిన బాధిత కుటుంబాలను హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా గత ఏడాదిక్రితం పొట్లపల్లి గ్రామసర్పంచ్ దేవసాని సుశీల భర్త దేవసాని రాజారెడ్డి మరణించగా వారి కుటుంబాన్ని కలిసి ఓదార్చి నివాళులు అర్పించి వారికి భరోసాను ఇచ్చారు. అనంతరం పందిల్ల గ్రామంలోని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు హనుమాండ్ల రాజారెడ్డి తండ్రి నారాయణరెడ్డి ఈ రోజు మృతి చెందగా వారిని కలిసి నివాళి అర్పించి సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిభీలూనాయక్, బిఆర్ఎస్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు వంగ వెంకట్రాంరెడ్డి, అక్కన్నపేట అధ్యక్షులు పెసరు సాంబరాజు, మార్కెట్‌చైర్మన్ ఎడబోయిన రజనితిరుపతిరెడ్డి, గందె చిరంజీవి, యువజన నాయకులు మేకల వికాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ

### -ఒడి బియ్యం, జంతు బలిలతో మొక్కులు



నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకోని మొక్కులు తీర్చుకుంటున్న భక్తుల దృశ్యం

**కౌడిపల్లి, జూలై 30, ప్రభాతవార్త:** జిల్లాలోనే రెండవ అతి పేద్ద జాతరగా పేరుగాంచిన మహిమలు కల్గిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఆదివారం నాడు భక్తులతో రద్దీగా మారిపోయింది. ఆదివారం నాడు భక్తులు ఉదయం నుండి పెద్దఎత్తున ఆలయంకు తరలి రావడం అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ముఖ్యంగా అమ్మవారికి సమర్పించే బోనాలు శివ సత్తుల విన్యాసలతో ఆలయం వరకు డప్పుచప్పులతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కాగా ఆలయం పూజారి శివప్ప అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తుల చేత కుంకుమార్చనలు, ఒడి బియ్యం పోయించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయం వద్ద ఏలాంటి ఆసౌకార్యాలకు చోటివ్వకుండా అన్ని ఆలయం ఈఓ మోహన్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓతోపాటు జూనియర్ ఆసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ పూజార్లు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

### టాక్ షోఎర్త్ సిరీస్ కన్జర్వేషన్ మేటర్స్‌ను ప్రారంభించిన డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా

ప్రముఖ ప్రకృతి పరిరక్షణ సంస్థ డబ్ల్యూడబ్ల్యూఎఫ్-ఇండియా తమటాక్‌షో ఎర్త్ సిరీస్ కన్జర్వేషన్ మేటర్స్‌ను ప్రారంభించింది. ఇది క్లిష్టమైన పర్యావరణ సమస్యలను తీర్చటం వన్య ప్రాణుల పరిరక్షణ లక్ష్యంగా చేసుకుంది. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పక్షిశాస్త్రవేత్త సంరక్షకుడు డాక్టర్ అసద్ రహ్మాని యూన్ అమేజింగ్ వరల్డ్ ఆఫ్‌బర్డ్స్ అనే అంశంపై తనప్రారంభ ప్రసంగాన్ని చేశారు.

## ప్రమాదవశాత్తు రైతు మృతి

**చేర్యాల, జూలై 30, ప్రభాతవార్త :** చేర్యాట పట్టణంలోని వెలుగల కాలానికి చెందిన రైతు వెలుగల చిన్న కృష్ణయ్య(57) ప్రమాదవశాత్తు నీట మునిగి మరణించారు. ఇటీవల కురిసిన వర్షాలకు బోరు స్టార్టర్ వర్షపు నీటిలో మునిగిపోవడంతో దానిని సరి చేసేందుకు పొలంలోకి దిగిన రైతు పొలంలో కాలు జారీ నీట మునిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ రిటైర్డు విఆర్ఓ మృతి



భూపాల్‌రెడ్డిని పరామర్శిస్తున్న ములుగు మండల ప్రజాప్రతినిధులు

**ములుగు, జూలై 30 (ప్రభాతవార్త):** వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదూరి భూపాల్‌రెడ్డి తండ్రి రిటైర్డు విఆర్ఓ కోదూరి యాదగిరిరెడ్డి(83) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు మండల పరిధిలోని మామిడ్యాల గ్రామంలో గల వారి ఇంటికి వెళ్ళి భూపాల్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదూరి యాదగిరిరెడ్డి మామి డ్యాల గ్రామానికి విఆర్ఓగా పనిచేసి ఎనలేని సేవలు అందించి పదవీ విరమణ పొందినట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా యాదగిరిరెడ్డి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగిశెట్టి గణేష్‌గుప్త, రైతు సమితి మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్జున్‌గౌడ్, కొన్యాల బాల్‌రెడ్డి, జుబేర్‌పాషా, అంజన్‌గౌడ్, పార్టీ మండల రైతు అధ్యక్షుడు వెంకట్‌రెడ్డితో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

### -సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్



వర్థరాజ్‌పూర్‌లో సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న సర్పంచ్

**మర్కుక్, జులై 30 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వర్థరాజ్‌పూర్ గ్రామానికి చెందిన బొల్ల వంశీ, కొడారి పాపవ్వ, అంతని సాయివినయ్‌లు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిల సహకారంతో మంజూరైన చెక్కులను ఆదివారం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్ల వంశీకి రూ.66వేలు, కొడారి పాపవ్వకు రూ.30వేలు, అంతని సాయివినయ్‌కి రూ.48,500 చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళిన నిరుపేద కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నగేష్, అశోక్, నాయకులు జహంగీర్, వెంకటేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, జులై 30 (ప్రభాతవార్త):** వర్గల్ మండల పరిధిలోని మజీద్‌పల్లి గ్రామానికి చెందిన పంపరి రాధిక అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఎంపిపి లతా రమేష్‌గౌడ్, సర్పంచ్ లత శివరాములుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

### -ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వరప్రసాద్‌రెడ్డి

**కడ్తాల్, జూలై 30 ప్రభాతవార్త :**

కడ్తాల్ మండల పరిధిలోని గోవిందాయపల్లి తండాలో ఆదివారం జరుపుకుంటున్న శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి గుడిలో బోనాల పండగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటి సభ్యులకు పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అనాదిగా వస్తున్న మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో కలిసి మెలిసి ప్రశాంతంగా పండగ జరుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూప్‌సింగ్, సికిందర్, మాజీ సర్పం చ్ రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, రాము వార్డు మెంబర్లు భాస్క ర్, మోహన్, నాయకులు శత్రు, రమేష్, సేవ్, నిరంజన్, శ్రీరామ్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సదస్సుకు తరలిన నేతలు

**మొయినాబాద్, జూలై 30 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ ఉద్యకారులకు తగిన గుర్తింపు ఇచ్చి వారి డిమాండ్లను నెరవేర్చాలని జిల్లా ఉద్యమ నాయకుడు కుమ్మరి రమేష్ అన్నా రు. ఆదివారం చెవెళ్లలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు హాజరయ్యేందుకు మొయినాబాద్ మండలం నుంచి వందల మంది ఉద్యమకారులు తరలి వెళ్లారు. తొలుత మహనీయుల విగ్రహాలకు పూలమాల లు వేసి ఉద్యమ ఉద్యమ ఉద్యమ జోహార్లు అర్పించారు. ఉద్యమ నాయకులు కుమ్మరి రమేష్, మహిపాల్, సోమ అవినాష్ యాదవ్, ప్రభాకర్‌రెడ్డి ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా సురంగల్‌లో మొహర్రం వేడుకలు

**మొయినాబాద్, జూలై 30 ప్రభాతవార్త:**

మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో కులమతాలకు అతీతంగా మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొహర్రం పండుగ సందర్భం గా పీర్లను ఉత్సాహంగా ఊరేగించారు. మొహర్రం పండుగ ముందు రోజు నుంచి తెల్లవారే వరకు గ్రామస్తులంతా కలిసి పీర్ల మసీదు వద్ద ఆడపడుచులు బతుకమ్మ ఆటలు జోరుగా ఆడారు. ఉదయం నాలుగు గంటల నుంచి పీర్లను ఎత్తుకుని చిన్న సవారి, పెద్ద సవారి పేర్లతో పెద్ద ఎత్తున ఊరేగింపు చేశారు. ముర్తుజా గూడా గ్రామం నుంచి ఆనవాయితీగా వస్తున్నటువంటి సవారీలు, సురంగల్ పీర్లు అలైబలై తీసుకుని అన్ని కలిసి ఊరంతా దప్పుల కోలాటం, సవ్వడితో ఊరంతా మారుమోగింది. సురంగల్ పీరీలు మృతుడు గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న పీర్లు అలైబలై తీసుకుని గ్రామంలో సవారిలా ఊరేగింపును ముగించుకుని తిరిగి సురంగల్ గ్రామానికి వస్తున్న సమయంలో గ్రామస్తులం తా కలిసి పెద్ద ఎత్తున కుండలనీళ్లతో వందల మంది శాఖలు నిర్వహించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

## మాణెమ్మ మృతికి నివాళులు

**కోట్‌పల్లి, జూలై 30, ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామ సర్పంచ్ సూర్యకళ మాణిక్యం, అత్త, మాణెమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం నాడు మృతి చెందింది. దీంతో కోట్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ బీరోల్ గ్రామానికి వెళ్లి మాణెమ్మ మృతి దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అయన వెంట నాయకులు సాయన్న నర్సింలు, నాగిరెడ్డి, ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**హుస్నాబాద్‌రూరల్, జూలై30, ప్రభాతవార్త**

మండలంలోని కూచనపల్లి గ్రామానికి చెందిన సోయం పోషవ్వ అనారోగ్యంతో మృతి చెందగా అదే గ్రామానికి చెందిన సోయం పోచవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం రోజున నేస్తం సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు మడప రాజిరెడ్డి ఆదేశాల మేరకు సొసైటీ కార్యదర్శి వంశీ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు నమిలికొండ శ్రవణ్, నిమ్మకంటి అఖిల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

### -బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ రవిందర్‌గౌడ్



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

**హుస్నాబాద్‌టౌన్, జూలై30, ప్రభాతవార్త**

ఆగస్టు 1న హుస్నాబాద్‌లోని క్యాస ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న బిసి రాజకీయ చైతన్య సదస్సుకు నియోజకవర్గంలోని బిసిలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు వెల్దండి సంతోష్, పట్టణ అధ్యక్షులు చొక్కాచారి, మండల ప్రధాన కార్యదర్శి వరియోగుల అనంతస్వామి, నాయకులు రాంప్రసాద్, రవిందర్, రాజేశ్, సతీష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -పంచాయతీ కార్మికుల గౌరవ అధ్యక్షులు మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్, జూలై30, ప్రభాతవార్త** పంచాయతీ కార్మకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల గౌరవ అధ్యక్షులు అయిలేని మల్లిఖార్జునరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రోజున పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ం ఎదుట కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల కక్షసాదింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. పంచాయతీ కార్మికులు 25 రోజులుగా సమ్మె చేస్తున్నా కనీసం వారిని చర్చలకు పిలవకపోవడం బాదాకరమన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు దుర్గయ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



ర్యాలీని అడ్డుకుంటున్న పోలీసులు

**కంగ్టి, జులై 30, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరిగిన ఘటనను నిరసిస్తూ దళిత క్రిస్టియన్లు ఆదివారం నిర్వహిస్తున్న ర్యాలీని ఎస్ఐ తన సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. మణిపూర్ ఘనటకు నిరసనగా పాస్టర్స్ ఏసప్ప కుమార్, రాజశేఖర్, మనోహర్, బిఎస్పీ తాలుకా ఇంచార్జి భీమన్న, బిఆర్ఎస్ నాగూర్ (బి) ఉపాధ్యక్షులు మల్లేష్, నాయకుల అబ్రహం, సాయలు, సుమంత్ బోర్గి సంజు, శంకర్, మనోమర్, హన్మంత్ వి దేవదాస్‌లు నిర్వహించే ర్యాలీని అడ్డుకున్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన పులిమామిడి రాజు

**జహీరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు ఆదివారం కలుసుకున్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పులిమామిడి రాజు మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, జిల్లా ముదిరాజ్ సంఘం కార్యదర్శి సతనయం ముదిరాజ్, చంగల్ రాజశేఖర్, పిట్ల రమేష్, మాణిక్యం, అనిల్, హరీష్, నందు, భువన తదితరులు పాల్గొన్నారు.

## టేకూర్ దూద్‌పీర్ల జాతరలో నరోత్తం



దూద్‌పీర్ల పండగలో పాల్గొన్న బిఆర్ఎస్ నేత నరోత్తం

**న్యాల్‌కల్, జులై 30, ప్రభాతవార్త:** మండలంలోని టేకూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన దూద్ పీర్ల జాతరలో బిఆర్ఎస్ నేత ఎర్రుల నరోత్తం పాల్గొన్నారు. దూద్‌పీర్ల జాతరకు హాజరైన నరోత్తంను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా గ్రామంలోని దర్గాలో నరోత్తం ప్రత్యేక ప్రార్థనలు చేసి దూద్‌పీర్లను దర్శించుకున్నారు.

## ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన నీలం ఆసుపత్రిని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఆసుపత్రిని ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యేను ఆసుపత్రి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసి లలఅల్లాహ్ ఖాన్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, నాయకులు ఢిల్లీ వసంత్, వెంకటేశం, ప్రభు పాటిల్, ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ్ మురుతజా, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**తలకొండపల్లి జూలై30, ప్రభాతవార్త :**

ఆపదలో ఉన్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని స్వగృహంలో తలకొండపల్లి గ్రామానికి చెందిన పెద్దయ్యకు మంజూరైన 25వేల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ....ఎంతో మంది నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదుకుంటున్నాయన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా సిఎం సహాయనిధి చెక్కులను ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా అందజేసి ఆదుకుంటున్నట్లు ఆయన చెప్పుకోచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, రైతు కమిటీ అధ్యక్షుడు నరసింహ, పెద య్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌వైఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఫర్నీచర్ విరాళం

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 30, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని స్వాతి అపార్ట్‌మెంటు అసోసియేషన్ వారికి ఎస్‌వైఆర్ ఫౌండేషన్ వారు ఫర్నీచర్ విరాళంగా అందజేసినట్లు ట్రస్టు చైర్మన్ సామల యాదిరెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో స్వాతి అపార్టుమెంటు అసోసియేషన్‌కు వంద కుర్చీలు, 20 టేబుల్స్ ఇతరత్రా ఫర్నీచర్ విరాళంగా అందజేసినట్లు ట్రస్టు చైర్మన్ పేర్కొన్నారు.

## కొల్చారంలో అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**కొల్చారం, జులై 30, ప్రభాతవార్త:** ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని ఆదివారం కొల్చారం మండలంలో తెలంగాణ సోషల్ రెసిడెన్సియల్ డిగ్రీ శాలలో ఘనంగా జరుపుకున్నారు. కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ సహకారంతో కార్వెడ్ స్వచ్ఛందర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్లు ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ సాక్రుబాయి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జులై 30న ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుకుంటోందన్నారు. అక్రమ రవాణ బాధితుల పరిస్థితి, వారి హక్కుల రక్షణను కల్పించడానికి ప్రతి సంవత్సరం అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బాల్య వివాహాల పైన విద్యార్థులతో ఈసందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. కానిస్టేబుల్ మహేష్ కుమార్ మాట్లాడుతూ యుక్త వయసులో ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో మసులు కుంటే వారి భవిష్యత్తు బంగారు బాట కావడం తధ్యమన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాగేంద్ర, మమత, సంధ్య, సత్యనారాయణ, దుర్గామణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొల్చారంలో మురుగుకాల్వల పరిశుభ్రత

**కొల్చారం, జులై 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం స్వచ్ఛ్ కొల్చారం నిర్వహించారు. గ్రామ పంచాయితీ పరిశుద్య కార్మికులతో గ్రామ సర్పంచ్ కరెంట్ ఉమా రాజాగౌడ్ గ్రామంలోని ఆయా వీధులలో గల మురుగుకాల్వలను పరిశుభ్రం చేయించారు. గత పక్షం రోజులగా గ్రామంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో మురుగు కాల్వలు నిండుకుని పోయి చెత్తా చెదారం కాల్వల్లో జామ్ అయింది. ప్రజలు అంటురోగాలకు దూరంగా ఉండాలన్న లక్ష్యంతో గ్రామంలో పరిశుభ్రత కొరకు స్వచ్ఛ్ కొల్చారం నిర్వహించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించరా?



తాళం వేసిఉన్న ప్రభుత్వ ఆసుపత్రి

**అల్లాదుర్గం, జులై 30 ప్రభాతవార్త**

మెదక్ జల్లా అల్లాదుర్గం మండల కేం ద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో ఆయా గ్రామాల ప్రజలకు సేవల అందించేందుకు గాను తెరుచుకోవాల్సిన ప్రభుత్వ ఆసుపత్రికి తాళం వేసి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆసుపత్రిలో సిబ్బంది రోగులకు చికిత్సలు అందిస్తూ ఉచిత మందులు పంపిణీ చేస్తారని గంపెడు ఆశతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఈ ఆసుపత్రికి తాళం వేసి ఉండటం మండల ప్రజలు ఆశ్చర్యపోయారు. ఆదివారం కూడా కొన్ని గంటలైనా తెచుకుని వచ్చే రోగులకు వైద్య సేవలు అందిచాల్సి ఉంటుంది. కాని ఆదివారం సెలవు పేరుతో విధులకు హాజరుకాపోవడంతో ఏమిటని పలువురు సిబ్బంది తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం ఆదివారం కూడ ఒక్కరు లేదా ఇద్దరు సిబ్బంది ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా ఈ ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఉండడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

## వర్షాలకు ఇళ్లుకూలీపోయిన బాధితులకు ప్రభుత్వం అండ

### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

**చేవెళ్ల, జులై 30, ప్రభాతవార్త**

ఇటివల కురిసిన భారి వర్షాలకు ఇళ్లుకూలిపోయిన భాదితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చేవెళ్ల ఏమ్మేల్యే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామంలో ఇటివ ల కురిసిన వర్షాల కారణంగా వినోదకు చేందిన ఇల్లు కూలిపోయిన దృశ్యం పరిశీలించారు. ఇందకు స్పందించిన చేవెళ్ల ఏమ్మేల్యే యాదయ్య 25 వేయిలు, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి 25 వేయిల రూపాయలను వినోదకు అర్దిక సహాయంను అందజేశారు. ఈ సందర్భంగాచేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ప్ర భుత్వం అన్ని విధాలుగా ప్రతి ఒక్కరిని అదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలతో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి, దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు ప్రబాకర్ పాల్గోన్నారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే

**నందిగామ జూలై30, ప్రభాతవార్త:**

ఇంట్లో ప్రమాదవశాత్తు గాయపడి ఆపరేషన్ చేయించుకున్న నందిగామ గ్రామానికి చెందిన వంకాయల మాధవరెడ్డికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అందజేశారు. తాటిగడ్డ తండాకు చెందిన రాత్లవాత్ సోమ్లా నాయక్ అనే అంగవికలాంగునికి ఉచిత బస్‌పాస్‌ను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సర్పంచ్ జెట్టావత్ రాజుతో పాటు ఎస్టీసేల్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.రవిందర్, జెట్టావత్ సోమ్లానాయక్, రాత్లవత్ బిచ్చా జెట్టావత్ ఈశ్వర్, రాందాసు, మెఘావత్ రవి, జెట్టావత్ వెంక టేష్, జెట్టావత్ ఈట, కారోబార్ శ్రీనివాస్ నాయక్, తదితరులున్నారు.

## మండల గౌడ సంక్షేమ సంఘం ఎన్నిక

**తలకొండపల్లి జూలై30, ప్రభాతవార్త :**

గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి తాలూకా సమావేశానికి ఆమనగల్ పట్టణంలోని భవాని గార్డెన్‌లో జరిగింది. ఈసందర్భంగా తలకొండపల్లి మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బత్తుల బాల కుమార్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షుడుగంగా నరసింహా గౌడ్, ముఖ్యసలహాదారులు కానం పాండుగౌడ్, రావిచెడు అంజయ్య గౌడ్, తిరుమణి కాశన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముకురాల అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తిరుమణి గణేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తిరుమణి విష్ణుగౌడ్, కోశాధికారి తిరుమణి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు రావిచెడ్ స్వామి గౌడ్, ఆయిల్ శ్రీశైలం గౌడ్, జినుకుంట్ల ప్రదీప్ కుమార్ గౌడ్, ఆయిల్ మల్లేష్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మల్గాని మల్లేష్ గౌడ్, శేఖర్ గౌడ్, పురుషోత్తం గౌడ్, కార్యదర్శులు వెంకట్ గౌడ్, సత్యం గౌడ్, కొండల్ గౌడ్, వెంకటయ్య గౌడ్, సత్యనారాయణ గౌడ్, మదర్ గౌడ్, నరసింహ గౌడ్, సురేష్ గౌడ్, ఉప కార్యదర్శి మల్లేష్ గౌడ్, లక్ష్మీకాంత్ రమేష్ గౌడ్, కేశవులు గౌడ్‌లను తాలుకా మండల గౌడ పెద్దల సమీక్షంలో తలకొండపల్లి మండల కమిటీని ఎన్నుకున్నారు. అదే విధంగా గౌడ సంఘం సంఘం తాలుకా మహిళా అధ్యక్షురాలిగా నిర్మల శ్రీశైలం గౌడ్‌లను ఎన్నుకోవడం జరిగింది.

### తిరుమల తిరుపతి దేవస్థానాలకు మంచి ఆదరణ

జూలై 22 నుంచి 24వరకు వారణాసిలో జరిగిన ప్రపంచంలో మొట్టమొదటి అతిపెద్ద అంతర్జాతీయ దేవాలయాల అన్వెన్షన్ ఎక్స్‌పోలో తిరుమల తిరుపతి దేవ స్థానాలకు మంచి ఆదరణ లభించింది. దేవాలయ వ్యవస్థలకు సంబంధించి సంస్థ నిర్వహణ కార్యకలాపాలను మెరుగు పరచడం వాటిని ఉద్ధరించేందుకు ప్రపంచం లోను మొట్టమొదటి సారిగా జరిగిన సమావేశంలో 32 దేశాల నుంచి 1098 మంది ప్రతినిధులు 250 మందికిపైగా ప్రసిద్ధ దేవాలయాలు పాల్గొన్నాయి.

